17వ సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
సోమవారం,24 జూన్ 2024

ఎమ్మెల్యే చింతమనేనితో జనసేన నేత అప్పల నాయుడు భేటీ

పెదవేగి,మేజర్‌న్యూస్: దెందులూరు నియోజకవర్గంలో ప్రజల ఆశీస్సులతో భారీ మెజారిటీతో గెలుపొంది శాసనసభ్యులుగా అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన 'చింతమనేని ప్రభాకర్'ని ఆదివారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధికార ప్రతినిధి ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు కలుసుకున్నారు.దుగ్గిరాలలోని చింతమనేని నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి ఎర్రింంచి ధర్మేంద్ర, మీడియా ఇంచార్జీ రవి తదితరులు పాల్గొన్నారు.

నేడు 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ' నిర్వహణ

ఏలూరు,మేజర్ న్యూస్: ఈ నెల 24వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుండి ఏలూరు కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ జరుగుతుంది. అదే విధంగా జిల్లాలోని అన్ని డివిజినల్ కార్యాలయాలు, మండల కార్యాలయాలు, మునిసిపల్ కార్యాలయాలలో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించుటకు "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ'నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

చిన్న వెంకన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే బొలిశెట్టి

ద్వారకాతిరుమల/తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్: ద్వారకా తిరుమల లో శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న కూటమి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాసరావు స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపించారు. స్వామివారి దర్శనం అనంతరం వేదపండితులు వేద ఆశీర్వచనం స్వామివారి చిత్రపటాన్ని శేష వస్త్రాన్ని ఆలయ మర్యాదలతో అధికారులు అందించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ జనసేన,బిజెపి, తెలుగుదేశం పార్టీతనమీదనమ్మకంఉంచి తాడేపల్లి గూడెం ఉమ్మడి కూటమి ఎమ్మెల్యేగా పదవి బాధ్యతలు ఇచ్చినం దుకు నాయకుల అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ చిన్న వెంకన్నస్వామి వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగిందని జనసేన బిజెపి టిడిపినా యకులు కార్యకర్తలఅభిమానుల ప్రజల ఆశీస్సులతో అత్యధిక మెజార్టీతో గెలుపొందడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లోఆయనతో పాటుస్థానిక నాయకులు,ద్వారకాతిరుమల స్థానిక జనసేన,బిజెపి, టిడిపి,కూటమి నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కూటమి ఘనవిజయంతో ఎమ్మెల్యేలు,నేతల సమావేశం

ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: మండలంలోని సిహెచ్ పోతేపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన ఎన్నికలలో కూటమి ఘన విజయం సాధించడంతో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చెలికాని సోంబాబు నివాసం వద్ద ఆదివారం ఉదయం విందు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా తాడేపల్లిగూడెం నియోజకవర్గం జనసేన పార్టీ ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, కొవ్వూరు టిడిపి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు,మాజీ జెడ్పిటిసి ముళ్ళపూడి బాపిరాజు విందు పాల్గొన్నారు.ఈ క్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గంటబాబ్జి,ఎంఆర్‌డిబలరాం,మండలటిడిపి నాయకులు కూరాకుల బుజ్జి, ఇమ్మడి రత్నాజీ, గువ్వల మావుళ్ళ రావు,రేవూరి వెంకటేశ్వరరావు, కూనపాం రామారావు, పాల్గొన్నారు.

మంచి మనసున్న కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

- అందరివాడుగా బదిలీపై వెళ్తున్న ఆయన ఏలూరు జిల్లా ప్రజల మనసుల్లో సుస్థిరం
- ఓటింగ్ శాతం పెరగడంలో ఆయన పాత్ర కీలకం

ఏలూరు,మేజర్‌న్యూస్: ఏలూరు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్‌ను రాష్ట్ర ప్రభుత్వం శనివారం రాత్రి బదీలి చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. రాష్ట్రంలో పలు జిల్లాల కలెక్టర్లను బదీలి చేసిన నేపథ్యంలోకలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌ను బదీలిచేసిజిఎడికిరిపోర్టుచేయాలని ఆదేశించింది.కాగా 2022 జనవరి 26న జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించి నాటి నుంచి ఆయన జిల్లా యంత్రాంగంతో మమేకమై రాజీ పడకుండా పరిపాలన సాగించారు. గిరిజన ప్రాంతాలలో పౌష్టిక ఆహారం అందించేందుకు సరికొత్త పథకాన్ని అమలులో తీసుకొచ్చారు. జిల్లా కలెక్టర్‌గా వె.ప్రసన్న వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగినకొన్ని ముఖ్యాంశాలను గుర్తు చేసుకుంటే..వాటిలో ప్రధానంగా చారిత్రాత్మక 'గోదావరి నదిలో వరదలు'(గత3-4దశాబ్దాలలోకూడా అత్యధికం) రెండు సార్లు నిర్వహించబడ్డాయి.వేలాది మందిని సకాలంలో రక్షించి, తరలించి సహాయక సేవలను అందించడంలో సేవలు మరువలేనివి. మహిళలు,పిల్లల ఆరోగ్యం,పోషణపై దృష్టి సారించి,'ప్రాజెక్ట్ అక్షజ' అమలు చేశారు. పిల్లలు లేని తల్లిదండ్రులను అనాథ పిల్లలను దత్తత తీసుకునేలా ప్రేరేపించారు, కోవిడ్ అనాథ పిల్లలకు సహాయాన్ని అందించడంలోవిశేషకృషి చేశారు. కైకలూరు,దెందులూరు నియోజకవర్గాలలో కొల్లేరు ప్రభుత్వ భూముల ఆక్రమణలను తీవ్రంగా వ్యతిరేకించి కొత్త ఆక్రమణల నుండి కొల్లేరును కాపాడడంలో అవిరళ కృషి చేశారు. నేషనల్ హైవేస్ అథారిటీ ద్వారా గ్రీన్ ఫైల్ హైవేని త్వరితగతిన అమలు చేయడంలోభేష్‌అయిన చర్యలు తీసుకున్నారు .ఆయుష్మాన్ భారత్ (భారత ప్రభుత్వం) కింద, 'ఎన్‌సిడి-సిడి సర్వే,ఏ బిహెచ్‌ఏ హెల్త్ కార్డ్'లో ఏలూరు జిల్లా దేశంలోనే "మొదటి

స్థానంలో" నిలవడంలో కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సమర్థవంతమైన పని తీరుకు ఓనిదర్శనం. కలెక్టర్ చొరవతో కేంద్ర ప్రభుత్వ ప్రత్యక్ష నిధులు ద్వారాఏలూరు పట్టణంలో 4 ఫౌంటైన్లు, గ్రీనరీ ని అభివృద్ధి చేపట్టారు.ఓటింగ్ శాతం 84.9కి పెరిగింది,ఇది గత సాధారణ ఎన్నికల 2019 కంటే ఎక్కువ నమోదు కావడం విశేషం. అందుకే కలెక్టర్ ఏలూరు జిల్లా జనం మదిలో అందరివాడుగా మిగిలారు అనడంలో ఎలాంటి అతిశయోక్తి కాదు.జిల్లాలో హెూమ్ ఓటింగ్ పెంచేందుకు ఆయనముందస్తుప్రణాళికలతోకిందిస్థాయి యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు.

టిట్కో గృహాల రుణాలు చెల్లించాలా? వద్దా?

పాలకొల్లు,మేజర్‌న్యూస్: టిట్కో గృహాల బ్యాంకు రుణాలను చెల్లించాలా?వద్దా?అనే మీమాంసలో లబ్ధిదారులుఉన్నారు.పది సంవత్సరాల క్రితం కేంద్ర ప్రభుత్వం తనవాటా పూర్తిగా చెల్లించిందని ఇటీవల పురందేశ్వరి తెలిపారు. ఎన్డీఏ కూటమి గృహాలను మంజూరు చేసింది, బ్యాంకు రుణాల ప్రాతిపదికన లబ్ధిదారులకు ఇచ్చారు.

అప్పట్లో అవి అసంపూర్తిగా ఉండడంతో ప్రభుత్వమారివైసిఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను 1లక్ష రూపాయలు చెల్లించి బ్యాంకు రుణం తీర్చేలా ప్రతిపాదన, 50వేల రూపాయలు సింగిల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టాల్సి ఉంది, అయితే వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల హామీ మేరకు లక్ష రూపాయలు ఇల్లును50వేలకు,50 వేల రూపాయల ఇల్లును 25 వేలకు కుదించారు, అయినప్పటికీ వైసీపీ 5సంవత్సరాల పాలనలో ఇల్లు నిర్మాణం పూర్తి కాకపోవడంతో లబ్ధిదారులకు కొందరికి మాత్రమే లభించాయి, ఇల్లు పూర్తి కాకపోయినప్పటికీ బ్యాంకుల నుండి లబ్ధిదారులకు నోటీసులురావడంతో లబ్ధిదారుడు లబోదిబోమంటు న్నారు, 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి బ్యాంకు రుణం రద్దుపరిచి ఇల్లు నిర్మాణం పూర్తి చేసి ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారు, అయితే ఇటీవల ఎన్డీఏ కూటమి అధికారంలోకివచ్చాక మంత్రి నిమ్మలరామానాయుడు లబ్ధిదారులనుమౌలిక సదుపాయా లపై ఆరా తీయడానికి వెళ్లారు.

మంత్రిని లబ్ధిదారులు బ్యాంకు నుండి రుణాలు చెల్లించాలని ఒత్తిడి వస్తోందని తెలుపగా మంత్రి రుణాలు చెల్లించాలని అన్నట్లుగా లబ్ధిదారులు చెబుతున్నారు.

ఎమ్మెల్యే బడేటి చంటితో నగర మేయర్,కార్పొరేటర్ల భేటీ

- నగరాభివృద్ధికి ఐక్యంగా కృషి చేయాలని నిర్ణయం

ఏలూరు,మేజర్‌న్యూస్:ఏలూరుశాసనసభ సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి)ని ఆదివారం ఉదయం పవర్‌పేటలోఉన్నశాసనసభ్యులు క్యాంపు కార్యాలయంలో నగరపాలకసంస్థమేయర్‌షేక్‌నూర్జహాన్ పెదబాబు, డిప్యూటీ మేయర్లు,కార్పొరేటర్లు,కో-ఆప్షన్ సభ్యులు ఎన్‌ఎంఆర్ పెదబాబు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాకప్పి,బొకే ఇచ్చి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు చంటి మాట్లాడుతూ నగర అభివృద్ధికి అందరం కలిసికట్టుగా పని చేద్దామన్నారు. ప్రభుత్వం నుండి ఎక్కువ నిధులు తీసుకొచ్చే బాధ్యత తను తీసుకుంటానని ఎమ్మెల్యే అన్నారు. మేయర్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ నగర అభివృద్ధివిషయంలో శాసన సభ్యులు చంటి వెంట నగరపాలక సంస్థ పాలకవర్గం ఉంటుందన్నారు. శాసనసభ్యులు చంటిని కలిసిన వారిలో డిప్యూటీ మేయర్లు ఎన్ సుధీర్ బాబు,గుడిదేశి శ్రీనివాస్,40మందికి పైగాకార్పొరేటర్లు,కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

పడిపోని స్వర్ణగా పేరుగాంచిన ఎం.టి.యు 1318 రకం

- వంద సంవత్సరాల ప్రగతి మంత్రి,ఎమ్మెల్యేకు వివరణ

పెనుమంట్ర,మేజర్‌న్యూస్:మారుటేరుప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో నూతనంగా నియమితులైన సహా పరిశోధనా సంచాలకులు డా.టి.శ్రీనివాస్ ఆదివారం రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి డా.నిమ్మల రామానాయుడు ను ఆచంట నియోజకవర్గ శాసన సభ్యులు పితాని సత్యనారాయణని కలిసి వందసంవత్సరాలపరిశోధనా ప్రగతిని గురించి వివరించారు.ఈసందర్భంగామార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం నుండి 2022వ సంవత్సరంలో విడుదల రైతుల మన్ననలు పొంది పడిపోని స్వర్ణగా పేరుగాంచిన ఎం.టి.యు 1318 రకాన్ని అందించి వాటి గుణగణాలను గురించి వివరించారు.ఈ సందర్భంగా సహపరిశోధనా సంచాలకులు ప్రభుత్యం అందదండలు పరిశోధనా స్థానానికి మెండుగా ఉండాలని కోరారు. ఈ నేపథ్యంలో మత్రి,శాసన సభ్యుల వారు రాబోయే కాలానికి పరిశోధనలో దిశానిర్దేశం చేసి సలహాలు,సూచనలు ఇచ్చారు.

ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కారం జరగాలి

పెదవేగి,మేజర్ న్యూస్: ప్రజా సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపాలని ప్రభుత్వ అధికారులకు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచించారు. ఆదివారం ఉదయం దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో ఆయనను పలువురు నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సిబ్బంది, ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దృష్టికి తీసుకురాగా వాటిని సత్వరమే పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.

యోగ ద్వారానే జ్ఞాపకశక్తి, శారీరక దృఢత్వం

- ఎమ్మెల్యే బడేటి చంటి

ఏలూరు,మేజర్‌న్యూస్: స్థానిక పేరయ్య కోనేరు,రామకోటి ప్రాంగణంలో ఫ్లాష్‌టీం ఆధ్వర్యంలో జరిగిన జయహెూ యోగా కార్యక్రమంలో శాసనసభ్యులు బడేటి రాధా కృష్ణయ్య (చంటి) ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలనచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.చంటి మాట్లాడుతూ యోగాను జీవితంలోభాగంచేసుకోవాలనితద్వారా జీవితంలో ఎదురయ్యే అనేక సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చనిఅన్నారు.

తాను ప్రతిరోజుతెల్లవారుజామున ఐదుగంటలనుండి కనీసం అరగంట సేపు యోగ,వ్యాయామం చేస్తానని అన్నారు.యోగా చేయడం వల్ల మనసును శరీరాన్ని ఒకటి చేస్తుందని యోగా చేయడం వలన జ్ఞాపక శక్తితో పాటు మానసిక,శారీరక దృఢత్వం మెరుగుపడుతుందని అన్నారు.ఇక్కడఏర్పాటు చేసిన ఫ్లాష్ శ్రీనివాస్‌ని,టీంని అభినందించారు. శ్రీనివాస్ చేస్తున్న సామాజిక సేవలో వారు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా నాదృష్టికి తీసుకొచ్చినట్లయితే వారికి వెన్నంటే ఉండి నాపూర్తి సహాయ,సహకారాలుఅందిస్తానన్నారు.ఈకార్యక్రమంలో ఏ.ఎస్.ఆర్.

స్టేడియం నుండివాకర్స్ అసోసియేషన్ సెక్రటరీ నాగ విగ్నేశ్వర రావు,ట్రెజరర్‌మాధవరావు,వైస్‌ప్రెసిడెంట్‌కొమ్మ నాగరాజు, ప్రధాన సలహాదారుడు ఎస్.కే. సత్తార్,వాకర్స్ సలహాదారుడు జంపా సూర్యనారాయణ రావు, డైరెక్టర్ గొంతిన రామకృష్ణ మహిళా వాకర్స్ ప్రెసిడెంట్ అరుణ,సెక్రటరీ మేరీ మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా పవన్ కుమార్

జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్: జీలుగుమిల్లిమండల ఆర్య వైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా చిత్తపూడి పవన్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆదివారం జీలుగుమిల్లిలో నిర్వహించిన ఎన్నికలలో పవన్ కుమార్‌ను సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడి పలువురు అభినందనలు తెలిపారు.

కాలువలో పడి విద్యార్థి గల్లంతు

తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్: తాడేపల్లిగూడెంమండలం పడాల గ్రామానికి చెందిన వానపల్లి సూరిబాబు కుమారుడు వానపల్లి మణికంఠ వయస్సు 16 సంవత్సరాలు తాడేపల్లిగూడెం జడ్పీ హైస్కూల్లో తొమ్మిదవ తరగతి చదువుతున్నాడు ఆదివారం 9:30 గంటలకు తన బార్బర్ షాప్ లో హెయిర్ కటింగ్ చేయించుకుని సైకిల్ పంచర్ వేయించుకోవడానికి తాడేపల్లిగూడెం చిన్న వంతెన వద్దకు వెళ్లి పంచర్ వేయించుకుని,అక్కడ ఉన్న ఏలూరు కాలువ మెట్ల వద్ద కాళ్లు శుభ్రం చేసుకొనుచుండగా కాలుజారి కాలవలో పడి మునిగి పోయినాడు.అతని కోసం టౌన్ పోలీసులు బోటు సహాయంతో గాలింపు చర్యలు చేస్తున్నారు.

నిత్య అన్నదాన ట్రస్టుకు విరాళాలు

ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: శ్రీ ఒకుళ మాత నిత్యాన్నదాన ట్రస్టుకు వేరు వేరు ప్రాంతాలకు చెందిన భక్తులు ఆదివారం ఉదయం విరాళాలను సమర్పించారు. ముందుగా స్వామి అమ్మవార్లను దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ఆఫీసు వద్ద గుంటూరు నగరానికి చెందిన మువ్వ భగవాన్ ప్రసాద్ రూ1లక్ష1వెయ్యి 116లు సూర్యప్రకాష్ లక్ష్మీ కమల పేర్లన విరాళాన్ని సమర్పించారు. నూజివీడు నగరానికి చెందిన వైవీ కృష్ణారావు రూ1లక్ష 1వెయ్యి 116లు వెంకట్రావు మంగతాయారు పేర్లను విరాళాన్ని సమర్పించారు. దాతలకు ఆలయ సూపరింటెండెంట్ రమణ రాజు విరాళ పత్రాలను ప్రసాదాలను చిందించి అభినందనలు తెలిపారు.

డ్రాప్ అవుట్స్ లేకుండా చూడాలి

- ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే రోషన్ కుమార్ సూచన

జంగారెడ్డిగూడెం,మేజర్స్యూస్: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను(బాలురు) శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ ఆదివారం సందర్శించారు. స్కూలు విద్యార్థులు డ్రాప్అవుట్స్ లేకుండాచూడాలని స్కూలు ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. పాఠ్య పుస్తకాలు సక్రమంగా పంపిణీ చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ ముత్తారెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షులు రావూరి కృష్ణ, హెచ్ఎం కె ఎస్ ఎల్ వి కుమారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

శాంతిభద్రత పరిరక్షణలోనే కాదు..

- సమాజ సేవలో నేను సైతం అని చాటి చెప్పిన సిఐ రఘు

కైకలూరు,మేజర్న్యూస్: జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి,డిఎస్పి ఈ శ్రీనివాసులు ఆదేశాలపై కైకలూరు టౌన్ ఇన్స్పెక్టర్ రఘు, కమ్యూనిటీ పోలీస్ కార్యకర్తలు,సిబ్బందితోకలిసి పేద ప్రజలకు ఉచిత అన్న సమారాధన కార్యక్రమాన్ని ఎమ్మెల్యేకామినేని శ్రీనివాసరావుచే కైకలూరుటౌన్లోసుమారు 600 మందిపేద ప్రజలకు అన్న సమారాధన నిర్వహించారు.

ఈసందర్భంగా కామినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని దానాలలో కేల్ల అన్నదానం చాలా గొప్పదని గతములో తెలుగుదేశం ప్రభుత్వ హయాములో ప్రతి గ్రామంలో ప్రతి పట్నాలలో అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసి పేద ప్రజలకు స్వల్ప రుసుముతో అన్న క్యాంటీన్లను నిర్వహించినట్లు, ఆ సంస్కృతిని ఇన్స్పెక్టర్ ఆకుల రఘు కొనసాగిస్తూ ఆదివారం అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహించడం చాలా, గొప్ప విషయమని కొనియాడారు. పోలీసు వారు అంటేనే కఠినత్వం కలిగినటువంటి వారు అనే భావం ఉన్న ప్రజలు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన పోలీసులు ప్రజలకు చేరువ అవుతారని అన్నారు.

ఇన్స్పెక్టర్ ఆకుల రఘు మాట్లాడుతూ పదిమందికి ఉపయోగపడేలాగా మొట్టమొదటిసారిగా కైకలూరు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పేద ప్రజలకుఅన్నసమారాధనకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మని, పోలీసువారు అంటే ప్రజలలో అనేక రకాలైనటువంటి అపోహలను తొలగించేకార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు.

పోలీస్ శాఖ ఇలా సమాజ సేవ చేయడం ద్వారా ప్రజల్లో పోలీస్ అంటే నమ్మకం ఏర్పడుతుందని ఈకార్యక్రమాన్ని తలపెట్టిన సిఐ ఆకులను ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, కైకలూరు ప్రజలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విటల్ రావు,టౌన్ పోలీస్ శాఖ సిబ్బంది,కొల్లి వరప్రసాద్, భలే యేసు రాజు, పూల రాజి, అధిక సంఖ్యలో పేద ప్రజలు పాల్గొన్నారు.

విజ్ఞాన భాండాగారం గ్రంథాలయం

పెదవేగి,మేజర్న్యూస్:విజ్ఞానాన్ని అందించే భాండాగారం గ్రంథాలయం అని పెదవేగి శాఖా గ్రంథాలయ గ్రంధపాలకుడు తోట అరుణ్ కుమార్ అన్నారు. పెదవేగిలోని శాఖా గ్రందాలయంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు.పలువురువిద్యార్థులు గ్రంథాల యానికి వచ్చి గ్రంధపఠనం చేశారు.

ఈ సందర్భంగా గ్రందపాలకుడు అరుణ్ కుమార్ మాట్లాడుతూ చదువుతోపాటు సృ జనాత్మకతను పెంచే కార్యక్రమాల్లో పాల్గొనడంద్వారా విద్యార్థిలో అంతర్లీనంగా ఉండే కళలు వెలికి వస్తాయని చెప్పారు. చదువుతోపాటు గ్రందపఠనం చేయడం విద్యార్థి ఉన్నతికి దోహదపడుతుందన్నారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా గ్రందపఠనం చేయాలని, అదే వారి జీవితాన్ని ఉన్నతమైన దిశగా నడిపిస్తుందని ఆయన తెలిపారు.

ఎమ్మెల్యే నాయకర్కు ఘన స్వాగతం

నర్సాపురం,మేజర్న్యూస్ : ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి నరసాపురం విచ్చేసిన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ కు స్థానిక 22 వ వార్డు కొత్తకాలనీలో ఘనస్వాగతంపలికారు.ఆదివారం సాయం త్రం ఆయన పట్టణానికి విచ్చేశారు.ఈసందర్భంగామహిళలు పూల వర్షం కురిపించి,హారతులతో స్వాగతం పలికారు.అనంతరం కేకు కట్ చేయించారు.ఈకౌన్సిలర్లు భారతి సురేష్,కొప్పాడి కృష్ణవేణి, తోట అరుణ,బొమ్మిడిసూర్యకుమారిలతో పాటు పలువురు జనసేన నాయకులు, వీరమహిళలు, తెదేపా,బిజేపి నాయకులు పాల్గొన్నారు.

104 వాహనల ఆకస్మిక తనిఖీ

ఏలూరు,మేజర్స్యూస్: ప్రభుత్వ 104వాహన స్టేట్ నోడల్ ఆఫీసర్ డా.మురగన్ ఆదివారం ఏలూరు జిల్లా గుడివాకలంక, చాటపర్రుకి సంబందించిన 104 వాహనలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీలు వాహనంలో ఉన్న పరికరాలు, మందులు,లాగ్ పుస్తకాలు చూశారు. ఈ కార్యక్రమంలో జిల్లా 104 అధికారి తేనే.విజయ్ బాబు,ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్స్ లంకా.హరీష్,కోసం కార్తీక్ సిబ్బంది పాల్గున్నారు.

డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన దినోత్సవం ఘన నివాళులర్పించిన బిజెపి

కూనవరం, మేజర్ న్యూస్ : భారతీయ జనసంఘాస్థాపకుడు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ గారు దేశ విభజన అనంతరం దేశంలో పరిణామాలు నెహ్రూ సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మితిమీరిన పోకడలు దేశాన్ని జాతిని నిర్వీర్యం చేస్తూ నియంతృత్వ పోకడలతో అఖండ భారత్ ను కండ భారత్గా చీల్చి దేశంలో లక్షలాదిమంది జాతి పౌరులని మతహింస పేరుతో బలవంతపు మతమార్పిడులు వారిపై విధ్వంస చర్యలు చేయడం వలన దేశ అఖండతకు ముంపు కలుగుతుందని ఉద్దేశంతో ఆరోజు కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా భారతీయ జనసంగ్ పార్టీ ఏర్పాటు చేసి అత్యధిక జనాభా కలిగిన దేశంలో అన్ని వర్గాల ప్రజలకు చట్టపరంగా రక్షణ కల్పించాలని భారతీయ సంస్కృతి మర్యాదలను కాపాడాలని సంకల్పంతో ఒకే దేశం ఒకే ప్రజా ఒకే చట్టం నినాదంతో అఖండ భారత్ కలలను సహకారం చేయాలని సంకల్పంతో ఆరోజు నెహ్రూ కుంచిత రాజకీయాలను ఎండగడుతూ జమ్మూ కాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దు చేయాలని దేశంలో అందరికీ ఒకే చట్టబద్ధత కల్పించాలని పోరాడి ఆరోజు ఉన్న నెహ్రూ కుట్రలకు 23/8/1953 లో కాశ్మీర్ నందు మరణించడం జరిగింది. వారి స్ఫూర్తిని వారి సిద్ధాంతాలని ఆదర్శంగా తీసుకొని ఈరోజు భారతదేశంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈరోజు దేశ అఖండతకు భంగం కలగకుండా వివాదాస్పదమైన కుట్ర పూర్వితమైన 370 ఆర్టికల్ ను రద్దు చేయడం జరిగింది. వారి కలలను సాకారం చేస్తూ ఈరోజు దేశంలో అత్యధిక పెద్ద పార్టీగా భారతీయ జనతా పార్టీగా ప్రపంచంలో అత్యధిక సభ్యత్వం ఉన్న జాతీయ పార్టీగా ఈరోజు ఎదరడం జరిగింది.కూనవరం మండల కేంద్రమైన భీమవరంలో కిసాన్ మోర్చా జిల్లా నాయకులు ఎన్ సత్యనారాయణ గారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించి వారికి నీరాజనాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంకు బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి నోముల రామారావు ఏ ఎస్ ఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకయ్య మండల కిసాన్ మోర్చా నాయకులు మడకం లక్ష్మణరావు మండల యువమోర్చా మునిగల నాగేంద్ర మడకం శ్రీను కారం వెంకటేష్ గొంది నాగేశ్వరరావు మండల కార్యదర్శి తుస్టి వీరబాబు పాల్గొని వారికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర జిల్లా నాయకులు మాట్లాడుతూ ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో బలవంతపు మతమార్పిడులు నిర్వహిస్తూ జాతి విధ్వంసానికి కొన్ని మత చాందస వాదులు ఒక ప్రణాళిక బద్ధంగా గిరిజన సంస్కృతులను నాశనం చేస్తూ గ్రామాలలో మాయ మాటలు చెప్పి మతమార్పిడులు చేస్తున్నారు దానివలన అనుభవిస్తున్న రిజర్వేషన్లు తొలగిపోతాయని బిజెపి నాయకులు హెచ్చరించడం జరుగుతుంది. ఈ విషయంపై ప్రభుత్వ అధికారులు దృష్టి పెట్టాలని డిమాండ్ చేయడం జరుగుతుంది. భారతీయ జనతా పార్టీ రానున్న 5 ఏళ్లలో ఏజెన్సీ ప్రాంతంలో బలమైన ప్రత్యామ్నాయంగా మారుతుందని తెలపడంలో ఏ విధమైన సందేహం లేదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామారావు పాయ వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

అభివృద్ధికి వన్నెతెచ్చిన సర్పంచ్ మట్టా కుమారి

పెనుమంట్ర,మేజర్ న్యూస్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరంకి చెందిన మమతా స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం మదర్ థెరిస్సా హెల్పింగ్ అసోసియేషన్, ఆఫీసు నందు మార్టేరు గ్రామ పంచాయతీ సర్పంచ్ మట్టా కుమారి కి విశ్వమాత మదర్ థెరిస్సా రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ సేవా పురస్కార్ అవార్డుని,ముఖ్యఅతిథి మదర్థెరిస్సాహెల్పింగ్ అసోసియేషన్, అధ్యక్షులు కర్రి మురళి శ్రీనివాసరెడ్డి అందించి దుశాలువాతో సత్కరించి పూల బొకేటను అందించి ఆశీర్వదించారు. సంస్థ అధినేత కోరుకొండ జాన్ అధ్యక్షత జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కర్రి మురళి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా అంకంపాలెం గ్రామ ఆడపడుచుగా నేడు మార్టేరు గ్రామానికి కోడలిగా వచ్చి అధిక విద్యావంతురాలిగా మార్టేరు గ్రామ సర్పంచిగా తనదైన శైలిలో గ్రామాభివృద్ధికి వన్నె తెచ్చిన ఘనత మట్ట కుమారి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరిస్సా హెల్పింగ్ అసోసియేషన్, వ్యవస్థాపకుడు, జాతీయ అవార్డు గ్రహీతలు డా.సాక రాజు,ఉపాధ్యక్షుడు నక్కా నరేష్ కుమార్ తదితరులు అభినందనలు తెలియజేసారు.

మొక్కలు నాటిన బిజెపి నాయకులు

నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ నాయకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి మండలంలోని లిఖితపూడి గ్రామంలోఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో మొక్కలు నాటారు. బిజెపి నియోజకవర్గ కన్వీనర్ మేకల సతీష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇతర కారణాలవల్ల వాతావరణం కాలుష్యం అవుతుందని, ప్రముఖుల జన్మదినం, వర్ధంతిల సందర్భ ంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. నరసాపురం రూరల్ మండలం అధ్యక్షులు నడికుడి పెద్దిరాజు (పండు), జిల్లా జనరల్ సెక్రెటరీ గుడాల ఈశ్వర్ చంద్ర, జిల్లా జనరల్ సెక్రెటరీ మెరుగుమువ్వల దిలీప్ నాగ భాస్కర్,రూరల్ మండలం ప్రధాన కార్యదర్శి చిట్టినేటి వెంకటేశ్వరరావు, కంచర్ల నాగేశ్వరావు, వనమాల శ్రీనివాస్, తోరం సాయిరాం, మెరుగు మోవల సుబ్రహ్మణ్యం ,పాలపర్తి నాగరాజు ,చందనాల మురళి ,తానుకొండ శ్రీను, గుట్ల సుబ్రహ్మణ్యం, వలవల వెంకటేశ్వరరావు, అప్పల నాగరాజు,తంగెళ్ల నాగరాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మంత్రి అనిత నేతృత్వంలో శాంతి భద్రతల పరిరక్షణ

కొయ్యలగూడెం,మేజర్ న్యూస్ : రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత నేతృత్వంలో,ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు సారధ్యం లో రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులో ఉంటయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గంగిరెడ్ల మేఘలా దేవి అన్నారు. బాపట్ల జిల్లా ఈపురుపాలెం గ్రామంలో ఇటివల ఒక మహిళపై అత్యాచారం చేసి,హత్య చేసిన ఉదంతం వెలుగులోకి వచ్చిన 36 గంటల్లోనే నిందితులను అరెస్టు చేసి తన మార్కును వంగలపూడి అనిత చూపించారని అన్నారు. కొయ్యలగూడెంలో ఆదివారం ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మేఘలా దేవి మాట్లాడుతూ హోం మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన దగ్గర నుంచి రాష్ట్రంలోని శాంతి భద్రతలను కాపాడుతూ అన్ని చర్యలు తీసుకుంటున్న రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితకు తన కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. హత్యకు గురైన సుచరిత ఆత్మకు శాంతి కలగాలని నిందితులకు కఠినంగా శిక్షించాలని ఆమె కోరారు. ఆ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు ఆమె తెలిపారు.

4న 127 చోట్ల అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

ఏలూరు,మేజర్స్యూస్: జూలై 4వ తేదీన అల్లూరి సీతారామరాజు 127వ జయంతి సందర్భంగా ఏలూరు పరిసరాల్లో 127 చోట్ల, 127 సంఘాలు, సంస్థలు కలిపి సభలు జరపాలని నిర్ణయించాయి. స్థానిక యూటీఎఫ్ జిల్లా ఆఫీస్లో వివిధసంఘాలు,సంస్థల ప్రతినిధుల సమావేశంకు ఎవిఆర్ విజ్ఞానకేంద్రంకార్యదర్శిగుడిపాటి నరసింహారావు స్వాగతం పలికారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ఆలపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు మరణించి 100 సంవత్సరాలు పైబడినా ఆయన జీవిత పోరాట పటిమ ఆదర్శప్రాయం అని అన్నారు.గుడిపాటినరసింహారావుమాట్లాడుతూ అల్లూరిసీతారామ రాజు జీవితం గురించి లఘునాటికలు ఎవరైనా ప్రదర్శన వీడియోలు 30వ తేదీ సాయంత్రం వరకు పి.రవికిషోర్ 98482 15477 లేదా పవన్ 6303713878, డి.గణేష్ 93945 51636లలో ఏదో ఒక వాట్సాప్ నంబర్కు పంపించాలని కోరారు. 4వ తేదీన సాయంత్రం ఏలూరు కోటదిబ్బలో ఉన్న ఛాంబర్ ఆఫ్ కామర్స్ సీతారామ భర్తియా కళ్యాణ మండపంలో జరిపే సభలో బహుమతులు ఇవ్వడానికి తీర్మానించారు.ఈనెల 28వ తేదీ నుండి 3వ తేదీ వరకు స్కూల్స్, కాలేజీలలో స్థానికంగా అల్లూరి సీతారామరాజు జీవితం, పోరాటం సంఘటనలు మీద డ్రాయింగ్ పోటీలు, ఏకపాత్రాభినయం , వేషధారణ పోటీలు ఆయా విద్యాలయాల వారు నిర్వహించాలని పిలుపు ఇచ్చారు. బహుజన ఆఫీసర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (బోఫ్) జాతీయ అధ్యక్షులు దేవరకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జూలై 3వ తేదీన,4వ తేదీన మొత్తం 127కు పైగా విద్యాలయాల్లో అల్లూరి సీతారామరాజు చిత్ర పటాలకు పూల దండలు వేసి వేలాది మందితో సభలు సమావేశాలు జరపాలని అన్నారు. సభలో వివిధ సంస్థలు,సంఘాలకు చెందిన విజిఎంవిఆర్ కృష్ణారావు,దువ్విరామారావు,పి.సురేష్, ఎస్.కస్తూరిరావు,పెరియార్, ఎస్ ఎన్ కట్టా,పి.రవీంద్ర,కె.లెనిన్, పి.దుర్గా ప్రసాద్ తదితరులు మాట్లాడారు. కమిటీకి బహుజన ఆఫీసర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (బోఫ్) జాతీయ అధ్యక్షులు దేవరకొండ వెంకటేశ్వర్లను కన్వీనర్గా ఎంపిక చేశారు.సమావేశంలో కార్యక్రమం ప్రచార ఫ్లెక్సీని ఆవిష్కరించారు.

నేడు ప.గో.జిల్లా వ్యాప్తంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

భీమవరం,మేజర్ స్యూస్: ఈనెల 24వ తేదీ సోమవారం భీమవరం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు ఉదయం 10 గంటలకు ప్రజా ఫిర్యాదు ల పరిష్కార వ్యవస్థ (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కర్ రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో,డివిజన్ స్థాయిలో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని డిఆర్ఓ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ప్రధాన రహదారికి అడ్డుగా పడిన భారీ వృక్షం

- పోలీసులు చొరవతో ట్రాఫిక్ యధాతథం

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలోని బోర్నగూడెం సమీపంలో ప్రధాన రహదారిపై భారీ వృక్షం కూలి పడడంతో ఆదివారం ఉదయం వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. మండలంలోని శనివారం రాత్రి నుండి కురుస్తున్న వర్షానికి భారీ వృక్షం నేలకొరిగి ఏలేశ్వరం నుండి నర్సీపట్నం వచ్చిపోయే వాహనాలకు అడ్డంగా పడడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. సమాచారం తెలుసుకున్న జడ్డంగి ఎస్సై రఘునాథరావు ఆధ్వర్యంలో పోలీసులు యువకులు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాన్ని లెక్క చేయక కోత మిషన్లతో చెట్లు కొమ్మలు తొలగించి వృక్షాన్ని రోడ్డు పక్కకు తీయడంతో వాహనాల యధావిధిగా రాకపోకలు సాగించాయి. దీంతోప్రయాణికులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

వర్షం ధాటికి కూలిన రేకుల షెడ్డు

ద్వారకాతిరుమల,మేజర్న్యూస్: వసంత నగర్ కాలనీలో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వెంకటలక్ష్మి కొంతకాలంగా రేకుల షెడ్డు వేసుకొని నివసిస్తున్నారు. శనివారం రాత్రి ఈదురు గాలులతో కూడినభారీవర్షంపడటంతో షెడ్డు కుప్పకూలి పోయింది.అదే సమయంలో గాలులకు కుటుంబ సభ్యులు మేలుకో ఉండటంతో బయటకు పరుగులు తీశారు.ఏ విధమైన ప్రాణహాని జరగలేదు కూలి పనులు చేసుకుంటూ నిర్మించుకున్న షెడ్డు కూలిపోవడంతో దిక్కుతోచని పరిస్థితిలో వారు ప్రభుత్వమే తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

మూసివేసిన ఔట్లెట్ను వెంటనే తొలగించి తూరంగి ముంపును నివారించండి

కాకినాడ రూరల్,మేజర్న్యూస్ : తూరంగి గ్రామ పంచాయతీ సమస్యలకు కొలువై ఉందన్న విషయం అందరికి తెలిసిందేనని, ఈ రెండు రోజులుగా కురిసిన వర్షాలకు జయప్రకాష్ నగర్, జడ్పీస్కూల్ఆవరణతదితరప్రాంతాల్లోకాలువలుసరిగా ప్రవహించక ఈ ప్రాంతాలన్నీజలమయం అయ్యాయని, అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా వారు దూరదృష్టితో వ్యవహరించకపోవడం వలన ప్రజలు నరకంఅనుభవిస్తున్నారని పౌర సంక్షేమ సంఘం నాయకులు సి.హెచ్.అజయ్కుమార్ ఆవేదనవ్యక్తంచేసారు.నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం తూరంగి గ్రామ పంచాయతీపై ప్రత్యేకంగా దృష్టిపెట్టి ధీర్ఘకాలంగా ఉన్నసమస్యలనుపరిష్కరించాలని అజయ కుమార్ విజ్ఞప్తి చేసారు. జయప్రకాశ్ నగర్ ముంపు ప్రాంతాన్ని జోగా అప్పారావు నాయకత్వంలో పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోపిక్రిష్ణ కాలనీ మీదుగా నిర్మించిన కాలువ నీరు ప్రవహించకుండా పంచాయితీ అధికారులు అడ్డుకట్ట వేయడం క్షమించరానిదన్నారు.